# కలం నిఘా

తెలుగు దినపత్రిక

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్ : బుధవారం 21 ఆగస్టు 2024

సంపుటి: 14, సంచిక: 138, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## అమరావతికి కేంద్ర సాయం
# 15 వేల కోట్లు

ఎడిబి, ప్రపంచ బ్యాంక్ ద్వారా ప్రతిపాదనలు ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు చర్చలు



2

## వ్యవసాయ సలహాదారుగా పోచారం

### డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా గుత్తా అమిత్



హైదరాబాద్ ఆగస్ట్ 20 (నిఘా న్యూస్) బీఆర్ఎస్‌కు గుడ్ బై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఒక్కొక్కరికి ప్రాధాన్యత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పార్టీ కండువా కప్పుకున్న నేతలకు ..మిగతా 2లో

# కేటీఆర్‌కు... రేవంత్ వార్నింగ్

## సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసి చూడండి

- సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతాము
- పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహం పెట్టాలనుకుంటున్నారా..!
- రాజీవ్ విగ్రహాన్ని టచ్ చేసి చూడండి తడాఖా చూపిస్తాం
- రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై దుమారం
- సచివాలయం ముందు ఏర్పాటుకు నిర్ణయం
- తీవ్రంగా తప్పుపట్టినన బీఆర్ఎస్ నేత కేటీఆర్
- రాజీవ్ జయంతి వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డ రేవంత్



**తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు**



హైదరాబాద్ ఆగస్టు 20 (నిఘా న్యూస్): ప్రస్తుతం తెలంగాణలో విగ్రహాల వార్ నడుస్తోంది. విగ్రహాలకు సంబంధించి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న అధికార కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్ గట్టిగానే విమర్శలు చేస్తోంది. సమస్యలను పక్కదారి పట్టించే డ్రామాలంటూ బిజెపి మరో వైపు ఎదురుదాడికి తెగించింది. తాము అధికారంలెకి వస్తే సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఘాటు వ్యాఖ్యలు పెను దుమారాన్ని ..మిగతా 2లో



**ఢిల్లీ గులాములు మాకు నీతులు నేర్పొద్దు : కేటీఆర్**



## కవితకు బెయిల్ కోసం
# కాంగ్రెస్ కృషి

### అభిషేక్ మను సింఘ్వికి అందుకే రాజ్యసభ పదవి

### కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ ఆగస్ట్ 20(నిఘా న్యూస్) లిక్కర్ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు వినిపిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వికి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభుత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ..మిగతా 2లో

## జగన్ అక్రమాస్తుల కేసు వాయిదా



హైదరాబాద్ ఆగస్ట్ 20(నిఘా న్యూస్) మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా పడిరది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలన్న పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ కేసులప త్వరితగతిన విచారణ జరపాలని హరిరామ జోగయ్య పిల్ దాఖలు ..మిగతా 2లో

## సచివాలయంలో...
# తెలంగాణ తల్లి విగ్రహం

### అలయ్ భలయ్‌కు సీఎంను ఆహ్వానించిన దత్తన్న



హైదరాబాద్ ఆగస్ట్ 20(నిఘా న్యూస్) తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సెక్రటేరియట్ ఆవరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం ..మిగతా 2లో

## 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు
# బీఆర్ఎస్ పిలుపు

### మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు
### వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



హైదరాబాద్, ఆగస్ట్ 20(నిఘా న్యూస్): రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా ..మిగతా 2లో

# గ్రామాల బలోపేతం లక్ష్యం

### జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమం

### స్థానిక సంస్థల అభివృద్ధి కోసం 1,452 కోట్లు విడుదల.. పంచాయితీరాజ్ సమీక్షలో చంద్రబాబు వెల్లడి



అమరావతి ఆగస్ట్ 20(నిఘా న్యూస్) వచ్చే జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమం నిర్వహిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని సీఎం తెలిపారు.పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్ర వాటా రూ. 500 కోట్లు విడుదల చేస్తామని సీఎం చెప్పారు.పంచాయతీ రాజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవిరీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు నింపుతామని అన్నారు. పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేస్తామన్నారు. ఒక ఇంటికి, ..మిగతా 2లో

## లేటరల్ ఎంట్రీ పోస్టులపై...
# కేంద్రం యూటర్న్

### కేంద్ర ప్రభుత్వంలోని 45 కీలక పదవుల్లోకి కాంట్రాక్టు పద్ధతిలో ప్రైవేటు వారిని నియమించడానికి యూపీఎస్సీ జారీ చేసిన ల్యాటరల్ ఎంట్రీ

### విపక్షాల వ్యతిరేకతో తగ్గిన ప్రభుత్వం



న్యూఢిల్లీ ఆగస్ట్ 20(నిఘా న్యూస్) వివిధ మంత్రిత్వ శాఖలలో 'లేటరల్ ఎంట్రీ' ద్వారా పోస్టుల భర్తీపై కేంద్ర ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. కేంద్ర ప్రభుత్వంలోని 45 కీలక పదవుల్లోకి కాంట్రాక్టు పద్ధతిలో ప్రైవేటు వారిని నియమించడానికి యూపీఎస్సీ జారీ చేసిన ల్యాటరల్ ఎంట్రీ'పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బీజేపీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ..మిగతా 2లో



## రుణమాఫీలో
# ఆలస్యం సరికాదు

### ప్రభుత్వ ఆశయం మేరకు బ్యాంకర్లు సహకరించాలి

### బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి సూచనలు

హైదరాబాద్ ఆగస్ట్ 20(నిఘా న్యూస్) రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. గ్రావిరీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా ..మిగతా 2లో

## రైతు రుణమాఫీపై దొంగ లెక్కలు

### మంత్రి ఉత్తమ్ సమాధానమే దీనికి జవాబు

### రాజీవ్ విగ్రహం పెట్టడం దారుణం.. మేం వచ్చాక తొలగిస్తామన్న జగదీశ్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు 20(ఆర్‌ఎన్‌ఎ): కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగటి దొంగలా దొరికిందని ఆరోపించారు. మంగళ వారం తెలంగాణ భవన్‌లో విలేడియా సమావేశంలో ఆ పార్టీ విధానాలపై నిప్పులు చెరిగారు. ఈ ..మిగతా 2లో

## భారీ వర్షాలపై సీఎస్ సమీక్ష

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం



హైదరాబాద్ ఆగస్ట్ 20(నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎస్ శాంతి కుమారితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. వచ్చే ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని ..మిగతా 2లో



## అమరావతికి కేంద్ర సాయం 15 వేల కోట్లు

**అమరావతి ఆగస్ట్ 20(నిఘా న్యూస్):** ఏపీ రాజధాని అమరావతికి రూ.15వేల కోట్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ప్రపంచ బ్యాంకు సహకారంతో ఈ నిధులు సమకూర్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధుల బృందం సమావేశమైంది. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ రుణం సమకూర్చనుంది. రెండు బ్యాంకుల ప్రతినిధులు ఈనెల 27 వరకు అమరావతిలో పర్యటించ నున్నారు. పురపాలకశాఖ మంత్రి నారాయణతో పాటు ఆర్థికశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధి, ఆర్థిక సాయానికి సంబంధించిన అంశాలపై సీఎంతో చర్చించినట్లు తెలుస్తోంది. అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు నిధులు అందిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన నేపథ్యంలో ఈ చర్చలు జరిగాయి. ప్రాథమికంగా అమరావతిలో చేపట్టాల్సిన పనులు, దశలవారీగా నిధుల విడుదలపై సీఎంతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు చర్చలు జరిపారు. అమరావతి ప్రాజెక్టులో పనుల పురోగతి, క్షేత్ర స్థాయి పర్యటనలు, భూ సవిరీకరణ, మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల అంశాలపై చర్చించారు. రాజధాని పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టులు, విధాన నిర్ణయాలను ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించనున్నారు. సీఆర్డీఏ పరిధిలో క్షేత్ర స్థాయిలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు పర్యటించారు. ఈ నెల 27వ తేదీ వరకు ఏపీలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు పర్యటించనున్నారు.

## వ్యవసాయ సలహాదారుగా పోచారం

**మొదటి పేజీ తరువాయి...**

పదవులు ఇవ్వగా తాజాగా ఒక యంగ్ లీడర్‌కు, మరో సీనియర్ నేతకు కీలక పదవులు ఇస్తూ రేవంత్ సర్కార్ జీవోలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కేబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఛైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డిని నియమించారు.

## సచివాలయంలో... తెలంగాణ తల్లి విగ్రహం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడ తెలంగాణ తల్లిని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసినట్లు వెల్లడిరచారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో మరోసారి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి, ఇందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచివాలయ ఆవరణను పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు స్థలం, ఏరియా డిజైన్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సూచించారు. పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం వెంట డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భేటీ అయ్యారు. అక్టోబర్‌లో నిర్వహించే అలయ్‌భలయ్ కార్యక్రమానికి రావాలని కోరారు. దత్తాత్రేయతో పాటు ఆయన కూతురు కూడా ఉన్నారు. దసరా మరునాడు అలయ్‌భలయ్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## లేటరల్ ఎంట్రీ పోస్టులపై... కేంద్రం యూటర్న్

**మొదటి పేజీ తరువాయి...**

కీలక ఉత్తర్వులు జారీ చేశారు. యూపీఎస్సీ నిర్ణయం సామాజిక న్యాయంతో ముడిపడి ఉండాలని పేర్కొన్నారు. యూపీఎస్‌సీ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని యూపీఎస్‌సీ ఛైర్మన్‌కు లేఖ రాశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. సామాజిక న్యాయంపై మోదీ సర్కారు దృష్టి సారించిన నేపథ్యంలో ఈ అంశాన్ని సవిరీక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శులు/ డైరెక్టర్ల నియామకానికి యూపీఎస్సీ ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించింది. దీన్ని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ తప్పుపట్టారు. దానిని జాతి వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఉన్నత స్థానాల్లో అణగారిన వర్గాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడం లేదని దీన్ని మెరుగుపరిచే బదులు, లేటరల్ ఎంట్రీ ద్వారా వారిని ఆ పదవులకు దూరం చేస్తున్నారన్నారు. సమాజ్‌వాదీ, బీఎస్పీ సైతం ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. భాజపా తమ అనుయాయులను పెద్ద పదవుల్లో కూర్చోబెట్టేందుకు చేస్తున్న కుట్రగా పేర్కొన్నాయి. దీన్ని జాతివిద్రోహ చర్యగా అభివర్ణించిన ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, అక్టోబర్ 2న దీనిపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బీఎస్పీ అధినేత్రి లేటరల్ ఎంట్రీలను రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల విమర్శలను భాజపా దీటుగా తిప్పికొట్టింది. లేటరల్ ఎంట్రీ నియామకాల్లో పాటించే నిబంధనలను గుర్తుచేసే పలు ఆదేశాలను ఉటంకించింది. ఈ విధానంలోనూ రిజర్వేషన్లను కచ్చితంగా పాటించాలంటూ 2020లో కేంద్ర హోంశాఖ విడుదల చేసిన ఓ మెమోను గుర్తుచేసింది. రాహుల్ గాంధీ చెప్పేవన్నీ అబద్దాలని కొట్టి పారేసింది. ఈ విమర్శలపై ఇదివరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ 'ఉన్నతోద్యోగాల్లో లేటరల్ ఎంట్రీపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు ఆ పార్టీ ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నాయి. ఈ విధానాన్ని తీసుకొచ్చింది గత యూపీఏ ప్రభుత్వమే. 2005లో వీరప్ప మొయిలీ అధ్యక్షతన నియమించిన రెండో ఎస్సార్సీ సైతం ఈ విధానాన్ని బలంగా సమర్థించింది. దాన్ని అమలుచేసేందుకు ఎన్‌డీయే ప్రభుత్వం పారదర్శక విధానాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఈ ప్రకటనను కేంద్రమంత్రి, ఎన్డీఏ భాగస్వామ్య లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్‌తో పాటు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఈ పద్దతిని తప్పుపట్టారు.

# కేటీఆర్‌కు... రేవంత్ వార్నింగ్

**మొదటి పేజీ తరువాయి...**

రేపుతున్నాయి. కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించు కుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుం టున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు బిడ్డా వీరీకు అధికారం ఇక కలనే, ఇక వీరీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా, బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడవిరీలుగా మారుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తామని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.

## కవితకు బెయిల్ కోసం కాంగ్రెస్ కృషి

**మొదటి పేజీ తరువాయి...**

సంతోషంగా ఉందని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయట పడిరదన్నారు. కాంగ్రెస్ నేతలే కేసీఆర్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నారని కేంద్ర మంత్రి చెప్పారు. అభిషేక్ సింఘ్వీ పెద్ద న్యాయవాది, అనుభవజ్ఞుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్‌లో గట్టిగా వాదిస్తారని అనుకున్నా కానీ తీరా చూస్తే లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలి. ఇన్నాళ్ళు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం. జైలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జైలుకు పంపలేదు ఎందుకంటే కాంగ్రెస్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు. రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు కల్ల. బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ. ఆ పార్టీతో పొత్తు ఉండదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం తథ్యం.' అని బండి సంజయ్ అన్నారు. అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు. ఈ కారణంగానే బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాము 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిలదీస్తుంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజీవ్ గాంధీ విగ్రహం పేరుతో లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన గుణ పాఠం చెబుతారన్నారు. బీజేపీనే కవితకు బెయిల్ ఇప్పిస్తోందని చెప్పడం దుర్మార్గం అన్నారు. బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాదిరిగా కోర్టులో కవిత బెయిల్ కోసం వాదిస్తున్నామా, అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. బెయిల్ ఇచ్చేది కోర్టులు అని, సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సరికాదని వార్నింగ్ ఇచ్చారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశంపై స్పందించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పందించిందన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని, జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హిందూ సమాజం అంతా సంఘటితం కావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## రుణమాఫీలో ఆలస్యం సరికాదు

**మొదటి పేజీ తరువాయి...**

పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని, ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడిరచారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024%-%25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62? వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించండి. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నాం. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధి చేయండి. 20 24%-%25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నాను. మొదటి క్వార్టర్ లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62శాతం వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. రాష్ట్రం యొక్క నగదు నిల్వలనిష్పత్తి మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకర్లది కీలకపాత్ర అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతుల ఖాతాల్లో తప్పులు సరిదిద్ది వారికి లబ్ది చేకూరేలా చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో పంటలు సాగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం కింద రూ.18వేల కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని తుమ్మల చెప్పుకొచ్చారు. కొంత మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని, అందుకు రకరకాల కారణాలు ఉన్నాయని చెప్పారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరించి రైతులకు తోడుగా నిలవాలని బ్యాంకర్లకు మంత్రి సూచించారు. నగదు జమ కాని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదని మంత్రి చెప్పుకొచ్చారు.గ్రామస్థాయిలో పని చేసే బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను రైతుల రుణ ఖాతాల్లో తప్పులు సరిదిద్దేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా బ్యాంకర్లను మంత్రి తుమ్మల కోరారు. రుణ మాఫీ చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేయడానికి సహకారం అందించాలని బాధ్యత బ్యాంకర్ల ఉందన్నారు. అంకెలు చదువుకోవడానికి ప్రతి మూడు నెలలకోసారి విరీటింగులు, బ్యాంకర్ల సదస్సు నిర్వహించడంలో అర్థం లేదని తుమ్మల పేర్కొన్నారు. రైతులు, పేదలు, నిమ్నవర్గాల ప్రజలకు పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా చేయడంలో కీలకంగా వ్యవరించాలని మంత్రి తుమ్మల బ్యాంకర్లను కోరారు.

## జగన్ అక్రమాస్తుల కేసు వాయిదా

**మొదటి పేజీ తరువాయి...**



చేశారు. ఇప్పటికే జగన్‌తో పాటు సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాప్రతినిధుల కేసులను త్వరితగతిన జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని పిటిషనర్ వాదించారు. ఈ క్రమంలో పిటిషన్లపై విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే, జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆగస్టు 14న ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడిరచారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

## గ్రామాల బలోపేతం లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏం అవసరమో గుర్తించి, ఆ సదుపాయాలను కల్పిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సవిరీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సంబంధిత శాఖా అధికారులు పాల్గొన్నారు. ఇదిలాఉంటే స్థానిక సంస్థల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,452 కోట్ల నిధులు విడుదల చేసింది. స్థానిక సంస్థల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు సూచనల మేరకు నిధులు విడుదల చేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తే.. తాము బలోపేతం చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల కోసం రూ. 1452 కోట్ల నిధుల విడుదల చేసింది కూటమి ప్రభుత్వం. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తున్నట్టు పేర్కొంది. గ్రామ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ. 998 కోట్లు, అర్బన్ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ. 454 కోట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ స్థానిక సంస□ల బలోపేతమే ప్రజా కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేశాం. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే మేం వాటిని బలోపేతం చేస్తున్నాం అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి అని మహాత్మా గాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది అన్నారు. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. ఈ నిధులతో గ్రామ, వార్డు స్థాయిల్లో పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నిధుల విడుదలతో స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగే అవకాశం కలుగుతుందని వెల్లడిరచారు ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.

## 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు బీఆర్ఎస్ పిలుపు

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందక పోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురిచేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని.. కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందని అన్నారు. ఇక బడ్జెట్‌లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని తెలిపారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు తీవ్రంగా మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి.. మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 40? మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ది చేకూరలేదని, క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేందుకే ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరపున ప్రభుత్వంపై పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## రైతు రుణమాఫీపై దొంగ లెక్కలు

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా ఆయన మాట్లాడుతూ..17 లక్షల 13 వేల మందికి రుణ మాఫీ చేయలేదని స్వయంగా మంత్రి ఉత్తమ్ ఒప్పుకున్నారు. రూ.31 వేల కోట్లు పూర్తిగా చేయటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఇది ఏ తేదీలోపు చేస్తారో స్పష్టంగా హామీ ఇవ్వాలన్నారు. సీఎం రుణ మాఫీ పూర్తయిందని డ్యాన్సులు చేస్తు న్నారు. మంత్రులు మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం చెప్పింది అబద్ధమని ఉత్తమ్ మాట లతో అర్దమవుతున్నది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా? చెంపలు వేసుకుంటావా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంగా ఇంకా మేము పని మొదలు పెట్టలేదు. ముందు ముందు మా తడఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ల్గ÷తులు ఆందోళన చేస్తే భయపెట్టిస్తారు. పోలీస్ స్టేషన్‌లో పెడతారు. వీరీరు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ మాత్రం రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్న మా డిమాండ్ పై సీఎం రేవంత్ తెలివి లేకుండా మాట్లాడుతున్నారు. తెలంగాణ సోయి, ఆత్మ లేని వ్యక్తులు సచివాలయంలో ఉండటం ఖర్మ అని ప్రజలు అనుకుంటున్నారు. ఖచ్చితంగా మేము అధికారం లోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్నారు. రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో లేదంటే రేవంత్ తన ఇంట్లోనో పెట్టుకోవాలని సూచించారు. సీఎం పదవిలో ఉండి తెలంగాణ తల్లిపై చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధమని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ నోటి నుంచి ఒక్కసారైనా తెలంగాణ పదం ఉచ్ఛరించారా? ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణకు ఏమి ఇచ్చారని నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు పెట్టాలని ప్రొఫెసర్ హరగోపాల్ రాహుల్ గాంధీకి లేఖ రాశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై కోదండ రామ్ స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు పైళ్లా శేఖర్ రెడ్డి, గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి, ఒంటెద్దు నరసింహా రెడ్డి ఉన్నారు.

## భారీ వర్షాలపై సీఎస్ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు వచ్చే ఐదు రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే నిర్ణయాన్ని కలెక్టర్లు తీసుకోవాలి. గత రాత్రి నుంచి గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినా వీలైనంత మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీస్కోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



**కాప్రా, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** భారీ వర్షాల కారణంగా జలమయం అయిన కాప్రా డివిజన్ సాయి రామ్ నగర్ కాలనీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసర అయితే తప్ప బయటకు రాకూడదు అని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరు ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అప్రమతంగా ఉండాలి అన్నారు. అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ లు ఏర్పాటు చేసి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మలేరియాను నివారిద్దాం

### ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్




**ఉప్పల్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డులో ఎంటమాలజీ విభాగం వారు ఏర్పాటు చేసిన మస్కిటో బెలూన్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా సంక్రమించకుండా జాగ్రత్త వహించాలని, దోమల నివారణ ద్వారా డెంగ్యూ మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ఇంట్లో ఇంటి పరిసరాల్లో దోమలు పెరిగేందుకు దోహదపడే నీటి నిల్వలు నిర్మూలించాలని అన్నారు. ప్రతి రోజు గంటలకు పది నిమిషాలు సమయం కేటాయించి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ మలేరియా, డెంగ్యూ నివారణ లో కీలక పాత్ర పోషిస్తున్న ఇంటమాలజీ సిబ్బందిని ఆయన అభినందించారు.

# జేఎల్ఎన్ఎస్ నగర్ లో అమ్మవారి బోనాలు



**మల్కాజిగిరి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ పరిధి జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ అమ్మవారి బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం జరిగిన ఉత్సవం సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ అమ్మవారికి బోనం సమర్పించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తాను అమ్మవారిని కోరుకున్నానని చెప్పారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ తో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 20 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి షిర్డీ హిల్స్ అంజయ్య నగర్ లో ఆలయ చైర్మన్ ఆడెపు నాగరాజు ఆలయం లో నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి మహేందర్ హనుమంత్ రమేష్ ప్రవీణ్ గుప్తా పి.ఎల్ ప్రసాద్ రవి ముప్పడి తిరుపతి గౌడ్ నార్లకంటి దుర్గయ్య శ్రవణ్ శివ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** శ్వాసకోశ చర్మ సంబంధ వ్యాధులకు కారణం అవుతున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాప్రా మండల తహసిల్దార్ సుచరిత తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా రాంకీ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ లో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలను రోగాల బారిన పడేలా రామ్ కి సంస్థ ప్రతిరోజు ఇష్టానుసారంగా ఆదర్శనగర్ లో లారీలకొద్దీ చెత్తను దంపు చేయడం క్షమించరాని విషయం అన్నారు. ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రాంకీ ప్రతినిధులను హెచ్చరించారు. చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనను ముమ్మరం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు జమ్మిగడ్డ ఆదర్శనగర్ చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, బిఏ నవీన్ గౌడ్, బద్రుద్దిన్ రామకృష్ణ, నరేందర్ రెడ్డి సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఏ రహీం కొందూరి మురళి పంతులు షేర్ మణెమ్మ శోభారాణి కల్పన సుజాత, యాదగిరి సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, నవీన్ గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో మండల స్థాయి క్రీడలు



**తూప్రాన్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** ఈనెల 29 నుండి 31 వరకు మూడు రోజులపాటు క్రిడలు నిర్వహించబడుతాయని మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గంగాల తెలిపారు. మంగళవారం స్థానిక తూప్రాన్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడల నిర్వహణ నిమిత్తం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లు పర్వతి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడల నిర్వహణతో పాటు క్రీడాకారులు మంచి నైపుణ్యం సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశమై మండల స్థాయి క్రీడోత్సవాలను ఈనెల 29 నుండి 31 వరకు 3 రోజుల పాటు నిర్వహించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. బాల బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. ఆగస్టు 29న వాలీబాల్, 30న ఖో ఖో, 31న కబడ్డీ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడోత్సవాలలో పాల్గొనే క్రీడాకారుల జట్ల వివరాలను ఈనెల 27 లోగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సరోజీనికి యస్.జి.యఫ్ గేమ్స్ ఫీ చెల్లించిన డి డి జిరాక్స్ కాపీ జత చేసి అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ సరోజినీ, వ్యాయామ ఉపాధ్యాయులు బాలేష్, శైలెందర్, శ్రీధర్ గౌడ్, నవీన్, సురేష్, శేఖర్, యం.డి.ఇర్ఫాన్, మహేష్, బాలరాజు పాల్గొన్నారు.

# హత్యాచారం నిందితులకు బహిరంగ ఉరే సరైన శిక్ష

**శ్రీకాళహస్తి, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** కోల్ కత్తాలో డాక్టర్ ను అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ జన సేన పార్టీ ఇంఛార్జి వినుత కోట మహిళలతో నల్ల జెండాతో బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ డాక్టర్ మౌమితకు సత్వరం న్యాయం చెయ్యాలని, నిందితులను తక్షణమే బహిరంగంగా శిక్షించి ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మహిళలపై అఘాయిత్యాలు రోజరోజుకి పెరిగిపోతున్నాయని, అఘాయిత్యాలు చెయ్యాలని ఆలోచన రావాలంటేనే భయపడే విధంగా బలమైన చట్టాలు తెచ్చి బహిరంగంగా శిక్షలు వెయ్యాలని, ప్రతి సారి అఘాయిత్యాలు జరిగినప్పుడు కొన్ని రోజులు నిరసన చేస్తాం, నామ మాత్రంగా అరెస్టులు చేస్తాం కానీ, అఘాయిత్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఎన్నో విప్లవాత్మక చట్టాలు తెచ్చిన ప్రధాని మహిళలపై అఘాయిత్యాల విషయంలో బలమైన చట్టాలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు గాయత్రి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, శారద కవిత పెద్ద




ఎత్తున మహిళలు కాలేజీ విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో సహాయక చర్యలు చేపట్టిన కాంగ్రెస్ నేతలు

**నాచారం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** సోమవారం తెల్లవారుజామున నుంచి కురిసిన వర్షానికి మల్లాపూర్ డివిజన్ లోని మర్రిగూడ ప్రాంతవాసులు వరద నీటి తాకిడితో ప్రజలు ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగుర బాల్‌రాజ్, ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ యెడల మనోహర్, సెక్రటరీ రూపేందర్ రెడ్డి లు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కాలనీ వాసులతో కలిసి ఆ ప్రాంతాల్లో పర్యటించి వరద నీరు పోయేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర్ సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ మర్రిగూడ ప్రజలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి మర్రిగూడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు మర్రిగూడ ప్రజలకు వరద నీటి సమస్య రాకుండా



శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. వరద నీటి కాలువల పూడికతీత పనులు సక్రమంగా జరగకపోవడం వల్లే కాలనీలోకి వరద నీరు వస్తుందన్నారు.

# రంగాపురంలో ఘనంగా బోనాల పండుగ



**పెబ్బేరు, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రాదాయాలకు చిహ్నమైనా బోనాల పండుగను పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు బోనాలతో పెద్ద సంఖ్యలో పోచమ్మ గుడికి భారులు తీరారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు ఆలయాన్ని అందమైన రంగులతో ముస్తాబు చేశారు. శ్రావణ మాసంలో గ్రామదేవతలను కొలిచి బోనాలు సమర్పిస్తే సంవత్సరమంతా అమ్మవారి దయా కటాక్షము తమపై ఉండాలని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించడం అనాదిగా తెలంగాణలో వస్తున్నా సంప్రాదాయం మహిళ భక్తులు ఉపవాసదీక్షలతో బోనాలను నెత్తిమీద పెట్టుకోని ఊరేగింపుగా తీసుకు వచ్చి అమ్మవార్లకు సమర్పించారు. చిన్నారులు కూడ బోనాలు మోయడం విశేషం. ముఖ్యంగా డప్పులతో అటపాటలతో అద్యాత్మికంగా బోనాల జాతర కొనసాగింది. ఈసందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ ప్రకృతిని కొలిచే సంప్రాదాయం తెలంగాణ సంస్కృతిలో ఉన్నదని శ్రావణ మాసంలో గ్రామాల్లో వర్షాలకు చిన్నపిల్లలకు, పెద్దలకు అంటురోగాలు వ్యాపించకుండా గ్రామదేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం తెలంగాణలో అనాదిగా వస్తున్న అచారమని అన్నారు.

# ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు



**రామంతాపూర్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని, భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవాలని, ఐటీలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్ ,ఎస్సి సెల్ ,బిసి సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో రాజీవ్ జయంతి ఉత్సవాలు



**నాచారం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని మహా నేతకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ ఐటీ రంగానికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వేసిన పునాదులే కారణమని అన్నారు. దేశంలో రాజీవ్ కంప్యూటర్ యుగాన్ని సృష్టించారని చెప్పారు. యువత దేశ పరిపాలనలో భాగస్వామ్యం కావాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిందే రాజీవ్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాళ్ళు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్.టీ,ఎస్.సి,ఓ.బి.సి నాయకులు ఎన్.ఎస్.యు ఐ నాయకులు సేవాదళ్, మైనారిటీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

### సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు



**షాద్ నగర్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** నేటి పోటీ ప్రపంచంలో యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని అందులో ఉన్నతంగా రాణించాలని ప్రముఖ సామాజికవేత డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు పిలుపునిచ్చారు. మంగళ వారం షాద్ నగర్ పట్టణంలోని రఫీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ కార్ డేకర్స్ షాపును డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలని, పదిమందికి ఉపాధి కల్పించాలని సూచించారు. షాపు నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందె రాజు,అందె రాఘవేందర్, రఫీక్, యాకూబ్, ఇమ్రాన్, షంషు, కుమార్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన వైద్య బృందం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ఏర్పేడు బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆరోగ్య వైద్యాధికారిణి డాక్టర్ గిరిజ ప్రకాశం తన సిబ్బందితో కలసి వసతి గృహంలోని వంటగది స్నానాల గదులు మరుగుదొడ్లు, నీటి నిల్వ తొట్టిని, ఆహార దినుసులు, మెనూ పట్టికను, పరిసరాల పరిశు భ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాగడానికి కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి గిరిజా ప్రకాశంతో పాటు వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వేంకటేశ్వర్లు, సి హెచ్ ఓ సుబ్బరాయుడు ఆశా వర్కర్ గీత వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో భారతీయులపై దాడులకు నిరసన



**గోకవరం, ఆగస్ట్ 20 (నిఘా న్యూస్):** బాంగ్లాదేశ్ లో మైనార్టీలైనా క్రిస్టియన్లు, బౌద్ధులు, హిందువులపై జరిగిన దాడులు, హత్యలు, అత్యాచారాలను నిరసిస్తూ విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన శాంతి ర్యాలీ నినాదలాతో దద్దరిలింది. గోకవరంతో పాటు చుట్టు పక్కల మండలాలు, గ్రామాల నుంచి వేలాదిగా మహిళలు ప్రజలు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక తంటి కొండ రోడ్డు లోని సీఎండీ కేఎస్ పివీ ఫిన్స్ లే అవుట్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ దేవి చౌక్ మీదగా గోకవరం గ్రామ చివరిలోని శివాలయం వరకు హిందువుల ఐక్యత వర్ధిల్లాలి,బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టి, అరాచకాలు సృష్టించిన వారిని తక్షణమే శిక్షించాలని పలు నినాదాలతో హోరెత్తుతూ సాగింది. తొలుత స్థానిక దేవిచౌక్ సెంటర్ వద్ద కలకత్తా అర్జీ కార్ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ ను అతి కిరాతంగా అత్యాచారం చేసి హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మృతిరాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్ డాక్టర్ ని జాలి దయ లేకుండా అతి కిరాతంగా అత్యాచారం చేయడం సహించలేని ఘోరం అన్నారు. ఈ సంఘటన అక్కడ ప్రభుత్వాలు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమని కన్నీటి పర్వతమయ్యారు. హిందువులపై గత వెయ్యి సంవత్సరాల నుంచి కూడా దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. భారతదేశంలో ఉన్న హిందువులు, క్రిస్టియన్స్, ముస్లింలు అన్నదమ్ములాగా బ్రతుకుతూ ఉంటే మతోన్మాదులు దుర్మార్గపు చర్యల వల్ల మన మధ్య చిచ్చు పెట్టి విడదీయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బంగ్లాదేశ్ లో మైనార్టీలైన క్రిస్టియన్లు, బౌద్ధులు, హిందువులు 450 మంది ని అతికిరాతంగా హత్యలు అత్యాచారాలు చేసి హతమార్చాలని వెల్లడించారు. హిందువులపై ముందు ముందు ఇటువంటి దాడులు జరగకుండా ఉండాలంటే అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మంన్ని కాపాడడం కోసం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన నిరంతర కృషి చేస్తుందని అన్నారు. శాంతి ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.పశ్చిమ బెంగాల్ లో ప్రభుత్వ వైఖరి విచక్షణ రహితంగా ఉందని, 11 మంది మహిళా ఎంపీ లతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా అయినా కానీ ఈ హత్యచార సంఘటనపై ప్రశ్నించిన పోవడం చాలా బాధాకరమని, టి ఎమ్ సి ప్రభుత్వం లో మహిళలు కు రక్షణే లేదని, ఈ హత్యచార సంఘటన దానికి నిదర్శనం అని, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పశ్చిమ బెంగాల్లో శాంతి భద్రతలు నెలకొలపాలని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దాసరి తమ్మన్న దొర,విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ్ శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్,రావిపాటి గోవిందా రావు, మట్టా మంగరాజు, సత్తి వెంకట రెడ్డి,ఎస్ రామ రెడ్డి,కుండ్ల సాయి రామ్ రెడ్డి,గవిని దుర్గ ప్రసాద్, దోసపాటి సుబ్బారావు మంగరోతు పద్ద రాజు బొమ్మిరెడ్డి శ్రీను, బత్తుల నానాజీ,కోన సురేష్,గండ్రేడ్డి సన్యాసి రావు చలం నల్లమిల్లి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోకో క్రీడలో ప్రతిభ కనబరిచిన మనస్విని


### 12వేల చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**రామంతాపూర్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీఏటా మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు నిర్వహించిన రాజీవ్ గాంధీ క్రీడా బహుమతుల ఉత్సవం పంజాగుట్ట రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద అట్టహాసంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రామాంతపూర్ కి చెందిన సత్యసాయి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని మనస్విని (10 తరగతి) కోకో క్రీడలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 12 వేల చెక్కును బహుకరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి,విద్యార్థిని, పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సహ నిర్వాకులు శంభుల శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం వెంకట్ సాయి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో జలమయమైన రహదారులు





**ఉప్పల్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఉప్పల్ లో అనేక ప్రాంతాలు, అనేక కాలనీలు, ఉప్పల్ ప్రధాన రహదారి జలమయ మయ్యాయి. ఉప్పల్ వరంగల్ జాతీయ రహదారిపై మోకాళ్ల లోతులో వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ఉప్పల్, మల్లికార్జున నగర్, శేష సాయి నగర్, కుమ్మరి కుంట, మల్లికార్జున నగర్ తదితర కాలనీలో వరద నీరు మోకాల లోతు నిలిచి పోవడంతో రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మల్లికార్జున నగర్, శేష సాయి నగర్, కుమ్మరి కుంట కాలనీల వాసులు వరద నీరు నిలిచిపోవడం వల్ల బయటకు రాలేకపోయారు. చిన్నపాటి వర్షాలకే ఆయా కాలనీలో వరద నీరు నిలిచిపోవడం పరిపాటిగా మారింది. జిహెచ్ఎంసి అధికారులు సహాయక చర్యలు చేపట్టిన ప్రయోజనం లేకుండా పోయింది. తాత్కాలిక చర్యలు చేపడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేయడం లేని ఆయా కాలనీ వాసులు ఆరోపించారు.

## చంద్రగిరివారి పల్లిలో వెలగని వీధి దీపాలు

### సమస్యను పరిష్కరించమంటే దాడులకు తెగబడుతున్నారు



**చంద్రగిరి, ఆగస్ట్ 20 (నిఘా న్యూస్):** పాకాల మండలం వల్లివేడు పంచాయతీ చంద్రగిరి వారిపల్లి లోని పలు విద్యుత్ స్తంభాల్లో గత రెండు సంవత్సరాలుగా వీధి దీపాలు వెలగక పోవడంతో చంద్రగిరి వారిపల్లి అంధకారంగా మారింది. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు చీకటి పడిందంటే బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేదు. సమస్య చెబితే వారిపైనే తిరుగుబాటు, దౌర్జన్యం చేసే విధంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఇంకెవరికి చెప్పుకోవాలో దిక్కు తోచని పరిస్థితిలో చంద్రగిరివారిపల్లి ప్రజలు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీ



**లోకేశ్వరం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని మంగళవారం ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ర్యాలీగా వెళ్లి మండల ఎమ్మార్వో మోతీరాం,కి వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్లో మాల మహానాడు బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ మండల అధ్యక్షులు యం ఆంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షులు భీమ్రావ్ డోంగ్రే, విట్టల్ కాంబ్లే, మండల అంబేద్కర్ అధ్యక్షులు మోడం శంకర్, భారతీయ బౌద్ధమసభ తెలంగాణ అధ్యక్షుడు ప్రభాకర్, గడపాలే,జి శ్రీనివాస్, చాకేటి లక్ష్మన్న,ప్రకాష్,నారాయణ, దేవిదాస్,దండే రమేష్, దిగంబర్, శ్రీరాములు,నరేష్, గంగన్న,చంద్రశేఖర్, ఆయా గ్రామాల మాల మహానాడులు నాయకులు పాల్గొన్నారు.

# ఐటీ రంగానికి పునాదులు వేసిన రాజీవ్ గాంధీ



### మాతృదేవోభవలో అన్నదానం చేసిన కేఎల్ఆర్

**బాలాపూర్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** ఐటీ రంగాన్ని ప్రథమంగా దేశ ప్రజలకు పరిచయం చేసిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెనగారి లక్ష్మారెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ దేశాభివృద్ధి ఐటితోనే సాధ్యమని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అప్పుడే గుర్తించి టెక్నాలజీని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి అనాధల మధ్య జరుపుకోవటం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం నాదర్ గుల్ జెడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బి.గోవర్ధన్ రెడ్డి, మద్రి హనుమంతరెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బంగారు బాబు, పుట్టగళ్ల జగన్, సుభాన్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారత షూటింగ్ బాల్ కార్యవర్గ సభ్యుడిగా పరుశ రాముడు



**కర్నూలు, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** భారత షూటింగ్ బాల్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులుగా కర్నూలుకు చెందిన పరుశ రాముడు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కొండ పోగు చిన్న సుంకన్న తో పాటు పలువురు కలిసి పరుశ రాముడు శాలువా తో పాటు పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. పరశురాముడు ఇదివరకే భారత జట్టు మేనేజర్ గా శిక్షకుడిగా రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న నేపథ్యంలో ఇటీవల ఢిల్లీలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుంచి పరుశ రాముడుని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారని చిన్న సుంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్నూలు ఏస్.జి.ఎఫ్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిడ్డయ్య, జిల్లా ఒలింపిక అసోసియేషన్ అధ్యక్షులు బి.రామాంజనేయులు, జిల్లా యోగాసనా అసోసియేషన్ కార్యదర్శి ఈడిగ ప్రభాకర్, జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు మల్లికార్జున, రాహుల్ అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణతోనే ఆరోగ్యం



### డాక్టర్.విద్య ప్రియ

**వికారాబాద్, ఆగస్ట్ 20 (నిఘా న్యూస్):** దోమల నివారణతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని డాక్టర్ విద్య ప్రియ వెల్లడించారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవంను పురస్కరించుకుని కొడంగల్ నియోజకవర్గం లోని అంగడి రైచూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విద్య ప్రియ సూచనల మేరకు వైద్య సిబ్బంది ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్య ప్రియ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ సూచనల మేరకు ప్రపంచ దోమల నివారణ దినోత్సవం జరుపుకోవడం జరిగిందని వెల్లడించారు. వైద్య సిబ్బంది ర్యాలీ కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు దోమ కాటు వలన కలిగే అనారోగ్య నష్టాలను గురించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. దోమ కాటుతో నే మలేరియా వ్యాధి సంక్రమిస్తుందని స్పష్టంగా తెలిపారు. మలేరియా వ్యాధికి లక్షణాలు తెలిపారు. తీవ్రమైన జ్వరం, కీళ్ల నొప్పులు, తీవ్రమైన తలనొప్పి వంటి తదితర లక్షణాలు తెలిపారు. సాధారణ జ్వరం అయితే సాధారణ ఔషధాలతోనే వ్యాధి నయమవుతుందని వెల్లడించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా మలేరియా వ్యాధి అని నిర్ధారణ అయితే యాంటీ మలేరియా ఔషధాలతో వ్యాధిని నయం చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. దోమ కాటు వలననే మలేరియా, డెంగ్యూ, బోధకాలు, చికెన్ గున్యా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని అన్నారు. ఈ దోమలు నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెట్టడం వలననే ఫలదీకరణం చెంది దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. కావున దోమల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేసి, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేందర్ రాజ్, క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి లు సుశీల, రఫీ, ఆరోగ్య సహాయకులు మధుసూదన్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీ..



**లోకేశ్వరం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని మంగళవారం ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ర్యాలీగా వెళ్లి మండల ఎమ్మార్వో మోతీరాం,కి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్లో మాల మహానాడులతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ మండల అధ్యక్షులు యం ఆంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షులు భీమ్రావ్ డోంగ్రే, విట్టల్ కాంబ్లే, మండల అంబేద్కర్ అధ్యక్షులు మోడం శంకర్, భారతీయ బౌద్ధమసభ తెలంగాణ అధ్యక్షుడు ప్రభాకర్, గడపాలే,జి శ్రీనివాస్,చాకేటి లక్ష్మన్న,ప్రకాష్,నారాయణ, దేవిదాస్,దండే రమేష్, దిగంబర్, శ్రీరాములు,నరేష్, గంగన్న,చంద్రశేఖర్, ఆయా గ్రామాల మాల మహానాడులు నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంపుసెట్లు దొంగల అరెస్ట్



**డోర్నకల్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మండలం లో వ్యవసాయ మోటర్ల దొంగల ముఠాను పట్టుకున్నారు. పోలీస్లు మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రామ్ నాద్ కేకన్ మాట్లాడుతూ గత కొంత కాలం నుండి మండల పరిధిలోని వ్యవసాయ బావుల వద్ద మోటర్లను దొంగిలించి ఖమ్మంలో అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న పది మంది సభ్యుల ముఠాలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, మరో నలుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి వద్ద నుంచి 4లక్షల 50వేల రూపాయల విలువ చేసే 19 మోటర్లతో పాటు రెండు అశోక్ లేలాండ్ వాహనాలను స్వాధీన పరుచుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగల ముఠాను పట్టుకున్న సీఐ భూక్యరాజేష్ నాయక్ ను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు ఏఎస్ఐ కోటేశ్వరరావు కానిస్టేబుల్ సైదులు కానిస్టేబుల్ కోటేశ్వరరావు సోమేశ్వర చారి సర్వర్ పాషా పాల్గొన్నారు.

## రోగులకు రొట్టెలు పాలు పండ్లు పంపిణీ



**గోకవరం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు,గర్భిణీలకు పండ్లు, పాలు,రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ ఎల్. రామలక్ష్మి, సత్యానంద్, 104 సిబ్బంది రాయుడు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, చిరంజీవి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకు సజీవ సాక్ష్యం ఫోటోగ్రఫీ

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డిద, ఆగష్టు 20 (నిఘా న్యూస్):** పోటో జీవ కలకు ప్రతిబింబంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంఘ ప్రపంచ పోటో గ్రాఫీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన పోటో ఎక్సిబిషన్ ప్రారంభించి చయా చిత్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పోటో మనసు పెట్టి తీస్తే రేపటితరం ఆధర్శమవుతుందని తెలిపారు.ప్రతి ఫోటో ఓ వై వైద్యం చూపడం పోటోగ్రాఫి లో కనిపిస్తుందనీ అన్నారు. ప్రస్తుత చరిత్రను భవిష్యత్ తరాలకుతెలియజేయడంలో ఫోటోలు ఎంతో కీలకంగా పని చేసస్థాయిని పేర్కొన్నారు. ఫోటోలు సజీవ సాక్షాలుగా నిలుస్తుయన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో ఫోటోగ్రఫీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రజలకు చేరవేయడంలో ఫోటోలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఫోటోలు కు ప్రజలను చైతన్యపరిచి భావోద్రేకాలను కలిగించే శక్తి ఉందని అన్నారు. ప్రజా సమస్యలను ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే గొప్ప ఆయుధమని అన్నారు. ఫొటోగ్రాఫర్లను వీడియో ఫోటో జర్నలిస్ట్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణం, ప్రకృతి,




అభివృద్ధి పథకాల అమలు ప్రజల జీవన ప్రమాణాలు తెలిపే కర దీపిక పోటో గ్రాఫి ఉందని అన్నారు. తమ చేసే ప్రతి పనిలో గత జ్ఞాపకాలను పది కాలాలపాటు తమ మదిలో ఉంచేది పోటో గ్రాపీ తెలిపారు. ఫొటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్ కు రాష్ట్ర స్థాయి బహుమతికి ఎంపికైనందుకు వారిని అభినందించారు. అనంతరరం జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎత్తిచూపడంలో పోటో ఎంతో కీలకమని అన్నారు. కరొనా సమయంలో ఫోటో జర్నలిస్టుల సేవల హర్షణీయమని పేర్కొన్నారు. ఫోటో చిత్రాల వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని, తెలిపారు. ప్రజల సమస్యలకు ప్రతిబింభలు ఫోటోలనితెలిపారు. అభివృద్ధి పనులు ప్రజలకు తెలియ జేయడంలో కూడా ఫోటోలు కీలకంగా పనిచేస్తాయన్నారు. అనంతరం టి ఐ ఐ సి చైర్మన్ నిర్మలరెడ్డి మాట్లాడుతూ నిరంతర శ్రామికులు పోటో జర్నలిస్టు లని తెలిపారు. ప్రతి పనికి సమయ పరిమితి ఉంటుందని ఒక్క ఫొటో జర్నలిస్టు మాత్రం సమయ పరిమితి లేకుండా పగలు రాత్రి పని చేస్తూనే ఉంటాడని టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాల్ లో వరల్డ్ ఫోటోగ్రాఫీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని అందించడం, అవగాహన కల్పించడం, సమాజాన్ని ప్రభావితం చేయడం ఫోటోగ్రాఫీ ఉండటం విశేషమని తెలిపారు. ప్రశ్నించడం, మధుర స్మృతులు అందించడం, చరిత్రను చూపడం ఒక్క ఫోటోగ్రఫికే సాధ్యమన్నారు. ఫొటో జర్నలిస్టులు ఆర్థికంగా ఎంతో వెనకబడ్డారని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. ఫొటో జర్నలిస్ట్ యూనియన్ కు జిల్లా పాత డీపీఆర్వో కార్యాలయాన్ని కేటాయించాలని అధికారులకు పోటోగ్రఫి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను టి జి ఐ ఐ సి చైర్మన్, కలెక్టర్, ఎస్పీ వీక్షించారు. ఈ సమావేశంలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు, కొండాపురం జగన్, కూన సంతోష్, ఫొటో జర్నలిస్టులు మురళీ, కృష్ణ, అరిఫ్, సత్యం, సంతోష్, సతీష్, పవన్, నరహరి కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కావలెను: ప్రిన్సిపల్ రాజు




**ముస్తాబాద్, ఆగష్టు 20 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 9,10 తరగతులకు బయో సైన్స్ అలాగే ప్రథమ ద్వితీయ సంవత్సరాలకు బోటనీ సబ్జెక్టులను బోధించుటకు ఆసక్తిగల అభ్యర్థులను నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ ముదురకోల రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23 వరకు అభ్యర్థులు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత సబ్జెక్టులలో తప్పని సరిగా పీజీ బిఎడ్ చేసి ఉండాలని తెలిపారు.ఇంటర్వ్యూ, డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

## ఘనంగా సద్భావనా దివస్



**అమరావతి, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని రాజీవ్ గాంధీ సంకల్పించాడు. అందుకే ఓటు వేయడానికి కనీస వయసు 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. రాజకీయాల్లో అవినీతిని అంతం చేయడానికి డిఫెక్షన్ నిరోధక చట్టాన్ని ప్రవేశపెట్టారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం ద్వేషం వివక్షాలేని సమ్మిళిత సమాజంగా భారతదేశాన్ని రూపొందించడం మానవత్వంతో అభివృద్ధి ఐక్యతకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి. రాజీవ్ గాంధీ జయంతిని సద్భావనా దివస్ గా ఏటా నిర్వహిస్తారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దూదిమెట్ల



**అడ్డగూడూరు, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం పరిధిలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన మద్ది మల్లయ్య అలియాస్ ఎర్రోళ్ల మల్లయ్య(85) సోమవారం రోజున అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్ది వెంకన్న, పొన్నాల నవీన్, బొబ్బిలి గిరి, మార్తా రమేష్, కూతాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



**తాండూరు, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే కంటి సమస్యలు దరి చేరవని కంటి వైద్యులు స్వామినాథన్ వెల్లడించారు. కంటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ సూచనల మేరకు రెండో విడత కంటి వైద్య పరీక్షలలో భాగంగా బషీరాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో బాలికలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పదిమందికి దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారణ అయిందని వెల్లడించారు. వారికి త్వరలో ప్రభుత్వం ద్వారా అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.

## ధర్మారంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ధర్మపురి, ఆగష్టు 20 (నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ధర్మారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద, వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ భారతదేశానికి అత్యంత పిన్న వయసుడైన ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారని,దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమనీ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారని, రక్షణ రంగంలో అత్యాధునిక ఆయుదాలను సమ కూర్చి దేశాభివృద్ధికి దోహదపడ్డారనీ, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధర్మారం మండలం అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి,ఏఎంసీ చైర్మన్ రుప్ల నాయక్, డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, గంధం మహిపాల్,నాయకులు దేవి జనార్ధన్, కాడే సూర్యనారాయణ, ఏదుల్ల అంజయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్



- రైతుల దృష్టి మళ్లించేందుకు ఫ్లెక్సీల వివాదం
- సిద్దిపేట్ సమావేశంలో బీఆర్ఎస్ పటాన్ చెరు నేతలు

**పటాన్ చెరు, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, మాట తప్పిందని బీఆర్ఎస్ పటాన్ చెరు నియోజకవర్గం నేతలు మండి పడ్డారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రైతు రుణమాఫి నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ పెద్ద మోసమని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ గురుంచి మాట్లాడుతూ 31 వేల కోట్లని చెప్పి చివరకు చేసింది 17 వేల కోట్లు తెలిపారు. 47 లక్షల రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పి చివరికి 22 లక్షల రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మోసం చేసిందని ఆరోపించారు. రుణమాఫీ కానీ రైతుల దృష్టి మళ్లించేందుకు హరీష్ రావు ఫ్లెక్సీల వివాదాం తెరపైకి తెచ్చి విమర్శలు చేస్తున్నారని అన్నారు. మైనంపల్లి హన్మంతరావు నేతృత్వంలో సిద్దపేటలో సభ ఏర్పాటు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ చారీ, వెంకటేష్ గౌడ్, పటాన్ చెరు డివిజన్ వార్డు మెంబర్ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మహేష్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం ముగింపు వేడుకలు



- కలకాలం గుర్తుండిపోయేది ఫోటో
- బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపు
- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

**తిరుపతి, అగస్ట్ 20 (నిఘా న్యూస్):** 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ముగింపు వేడుకలను తిరుపతి ప్రెస్ క్లబ్ లో తిరుపతి ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ముగింపు వేడుకలకు నన్ను ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఫోటో జర్నలిస్టులైన మీరు, పోలీసులమైన మేము. అందరూ సమాజం శ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేస్తున్న వారిమే అని అన్నారు. మన సమిష్టి కృషితో భవిష్యత్తులో సమాజానికి ఇంకా మెరుగైన సేవలు అందిస్తామని ఆకాంక్షించారు. రేపటి సమాజాన్ని నిద్ర లేపడానికి పరితపిస్తుంటారు. మీకు పోలీస్ శాఖ నుండి నుండి పూర్తి సహాయ సహకారం ఉంటుందని, అదే సమయంలో సమర్ధవంతంగా బాధ్యతాయుతంగా కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తిరుపతి ఫోటో జర్నలిస్టులను కోరారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో రాజీవ్ గాంధీ జయంతి



**కోదాడ, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జయంతి సందర్భంగా మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బాపూజీ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు చిలకమూడి శ్రీను, షేక్ నాగుల్ మీరా వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు రాఘవరెడ్డి సింగిరెడ్డి కిరణ్ రెడ్డి గొట్టేముక్కల బాబురావు ధరావత్ సైదులు గొండ్రియాల ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ ఏటుకూరి రమేష్ నాగేంద్రబాబు పాకనాటి రాఘవరెడ్డి గద్దె రామారావు, గింజపల్లి రఘు హనుమంతు వెంకటేశ్వర్లు కత్రం జ్ఞానేంద్ర రెడ్డి భూక్య నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాపురంలో ప్రారంభమైన తితిదే ధార్మిక ప్రవచనాలు



**నంద్యాల/పొన్నా పురం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** అనన్యభక్తితో భగవంతుడిని ఆరాధించే భక్తులకు భగవంతుడే అండయై నిలిచి, బ్రతుకులను పండిస్తాడని, పరమాత్మ కృపారసము త్యాగజీవుల పైనే వర్షిస్తుందని, టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పొన్నాపురం ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేసిన సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ రమేష్, కంభగాని తిరుమల గౌడ్, పసుపుల రామ నర్సింహులు, అర్చకులు మన్యం మహేష్, బరాబరి లింగేశ్వరరావు, వెంకటరావు, నాగిళ్ల హరిబాబు, పామయ్య, జంగా లక్ష్మీకాంత్, పి.వెంకట జానకయ్య భజన గురువు నాగెళ్ళ ఆదిశేషమ్మ, చిట్టి నరసింహులు, పి.సుభద్రమ్మ, గాయిత్రి, ఎన్.లక్ష్మీదేవితో పాటు భక్త సమాజం పాల్గొన్నారు.

## వలిగొండలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**వలిగొండ, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కిష్టయ్య వారి ఆధ్వర్యంలో 80వ జయంతి వేడుకలు నిర్వహించి. రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం. ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత వీరుడు నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సేవలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పబ్బు ఉపేందర్ గౌడ్ బెలీదే నాగేశ్వర్ మండల నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, సహదేవు, కాసుల వెంకన్న, ఎమ్మె లింగ స్వామి, ఈతాప రాములు, ధనంజయ గౌడ్, సోమేశ్, యూత్ అధ్యక్షులు బత్తిని నాగేష్ గౌడ్, రేఖల ప్రభాకర్, దయ్యాల శ్రీశైలం, ఎమ్మె లింగస్వామి, రవి, బాల నరసింహ, రేసు బుచ్చిరెడ్డి, కొమురయ్య, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న.. ఉద్యమకారుల చైతన్య యాత్ర



వలిగొండ, ఆగస్టు 20 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని సెప్టెంబర్ 1న భువనగిరిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ చైతన్య యాత్రకు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ ఉంటుందని ర్యాలీని జయప్రదం చేయడానికి ప్రతి ఉద్యమకారుడు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశానికి అధ్యక్షత వహించిన కదిరేని స్వామి, నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు మంటి రమేష్, సీనియర్ నాయకులు శీలం స్వామి, జిల్లా నాయకులు మల్లం వెంకటేశం. చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్, రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్, బీబీనగర్ మండల అధ్యక్షులు ధారావత్ చంద్రభాను, బొడ్డుపల్లి లింగయ్య, ఇమామ్, చౌటుప్పల్ శ్రీనివాస్, గంగ దారి సత్తయ్య, శిల్పంగి గణేష్. మంటి లింగయ్య, పబ్బు లక్ష్మయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

**పాలకుర్తి, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 70వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల రాజీవ్గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు లతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశన్ని ఐటి రంగంలో అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందన్నారు. టెలి కమ్యూనికేషన్, ఐటి రంగాల్లో పెను మార్పులను తీసుకువచ్చారని తెలిపారు. సమాచార విప్లవ పితామహుడిగా



రాజీవ్ గాంధీ పేరు సంపాదించుకున్నాడని తెలిపారు. 40 సంవత్సరాలకే భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భైరవ్ భార్గవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, పిసిసి మాజీ సభ్యులు గంగు కృష్ణమూర్తి, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాకసోమయ్య, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, మాదాసు హరీష్ గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, బండిపెల్లి మనమ్మ, గాదెపాక భాస్కర్, నాయకులు బానోతు కిషన్ నాయక్, ఏలూరి యాకన్న, వెంకటయ్య, బానోతు రమేష్ నాయక్, తాళ్ల సోమనారాయణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల

- కోల్ కత్తా ఘటనపై కదం తొక్కిన వైద్యులు
- నిందితులను కఠినంగా శిక్షించాలన్న ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** పశ్చిమ బెంగాల్ కోల్ కతలో ట్రైనీ డాక్టర్ మౌమిత దేబ్ నాథ్ పై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వైద్య విద్యార్థులతో కలిసి మానవ హారంగా ఏర్పడి రాజానగరం పీహెచ్సీ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు అమానుష ఘటనలో బలైన సోదరికి మద్దతుగా నిలిచి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ప్రిన్సిపాల్ ను సన్మానించిన ఉపాధ్యాయులు



**లోకేశ్వరం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎఫ్ ఏ సి ప్రిన్సిపాల్ గా కే గౌతమ్, మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పగిస్తూ ఇంటర్ బోర్డు అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో ఆయన మంగళవారం ఎఫ్ ఏ సి ప్రిన్సిపాల్ గా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కొత్త ప్రిన్సిపాల్, మాట్లాడుతూ తన లోకేశ్వరం కళాశాలలో ఎఫ్ ఏ సి ప్రిన్సిపాల్ గా బాధ్యతలను చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనబాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ కళాశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఉన్నత అధికారుల అదేశాలు, సూచనలు, సలహాలను పాటించి కళాశాల అభివృద్ధికీ కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్, చిన్నయ్య, విఠల్, మహేందర్, సాయినాథ్, శ్రీధర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**తాండూరు, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోహిత్ మహారాజ్, మార్కెట్ కమిటీ సభ్యులు మునీర్ అహ్మద్, మాజీ వార్డు సభ్యులు సిద్ధూ, రాజన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బేషరతుగా పంట రుణాలు మాఫీ చేయాలి



**లోకేశ్వరం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మండలం రాయపూర్ కాండ్లి రైతులు మంగళవారం తహశీల్దార్ మోతిరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అన్ని సక్రమంగా ఉండి కూడా చాలా మంది రైతులకు డబ్బులు జమ కాలేదని అన్నచారు. బేషరతుగా పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి





## అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి

**అమీన్ పూర్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచనలకు అనుగుణంగా రేపటి నుండి ప్రతి రోజు సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా వ్యాధులు ఉంటే సర్వే సిబ్బందికి తెలపాలని, ఇందుకు అనుగుణంగా వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో, కాలనీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ రక్షిత మంచినీరు మాత్రమే తీసుకోవాలని, జ్వరం వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆర్ఓ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రాధిక, కుశీక్, 23వ వార్డ్ కౌన్సిలర్ ఎండీ జహంగీర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీతో రైతులకు విత్తనాలు ఎరువుల పంపిణీ



**పెద్ద పంజాణి, అగస్ట్ 20 (నిఘా న్యూస్):** మండలంలోని కోగిలేరు సచివాలయంలో పంచాయతీ పరిధిలోని రైతులకు మంగళవారం సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ధరలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో మొక్కజొన్న, జొన్న విత్తనాలతో పాటు యూరియా ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ మేరకు ప్రభుత్వం నిర్దేశించిన సబ్సిడీ ధరలతో రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. జొన్న మొక్కజొన్న విత్తనాలు తీసుకున్న రైతులు తప్పకుండా పంట సాగు చేయాలని అలాగే పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెరికల్చర్ అధికారి నరేష్, వెల్ఫేర్ అధికారి నజీర్ భాష, వెటర్నరీ అసిస్టెంట్ రెడ్డి కుమార్, మాజీ సర్పంచ్ శివయ్య, నాయకులు నాగేశ్వరరావు, వెంకటరమణ, నాదముని, విజయేంద్ర, పరమేశ్వర, శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, సుబ్రమణ్యం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుబంద లే అవుట్ ను పరిశీలించిన కలెక్టర్

**కోరుకొండ, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** మంగళవారం రాజానగరం మండలం వెలుగుబంద హౌసింగ్ కాలనీ ని హౌసింగ్, ఆర్ ఎం సి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించి, గృహ లబ్దిదారులతో వారి సమస్యలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కలుగ చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ వెలుగబంద లే అవుట్ గృహ లబ్దిదారులు సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్ లో మరింత మంది లబ్దిదారులు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టే దిశగా అవగాహనా కల్పించాల్సిందిగా క్షేత్ర స్థాయి అధికారులకి, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వానికి మీ సమస్యలు తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పిడి ఆర్ కృష్ణ నాయక్ ఆర్డబ్ల్యూఎస్



ఎస్ ఈ డి.బాలశంకర్ రావు, డీ ఈ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ చెక్కుల పంపిణీ

**అమీన్ పూర్, ఆగస్ట్ 20 (నిఘా న్యూస్):** నిరుపేదల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపల్ పరిధిలో వివిధ కాలనీలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 57 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని



చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తాసిల్దార్ రాధా, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**ధర్మపురి, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ర్యాగల్ల లచ్చుమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ గ్రామ మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్ అండగా నిలిచారు. మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులకు కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించగా, గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్ తనవంతుగా ఆర్థిక సాయం అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పులకొల్ల సుజాత లింగమూర్తి, పోగుల లస్మయ్య, సామల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ కౌన్సిల్ సమావేశం



**ఖమ్మం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)నిర్మాణ కౌన్సిల్ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరుగుతుందని, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ నిర్మాణం. ప్రజా ఆందోళనలు. సాయుధ పోరాట వారోత్సవాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరు కానుండగా సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పాల్గొంటారని ప్రసాద్ తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## పాలకుర్తిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

### సీనియర్ ఫోటోగ్రాఫర్ కు ఘన సన్మానం



**పాలకుర్తి, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా ఫోటోగ్రఫీనే తన వృత్తిగా మలుచుకొని కొనసాగుతున్న బొమ్మ గాని ప్రదీప్ గౌడ్ ను మంగళవారం పాలకుర్తి సీనియర్ ఫోటోగ్రాఫర్ గా గుర్తించి పాలకుర్తి ఫోటో గ్రాఫర్ యూనియన్ సభ్యులందరూ కలిసి సోమేశ్వర ఫంక్షన్ హాల్లో ఫోటోగ్రాఫర్ యూనియన్ మండల అధ్యక్షుడు రాపోలు రాము, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు, పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పట్టూరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు ఎడవెల్లి వెంకన్న, గజ్జి రాజు గుడికందుల నరేష్ ,చిలిముల్ల బాబు, ఇల్లందుల అశోక్ చిన్నబోయిన అశోక్, ఫోటోగ్రాఫర్ లు రాపోలు లక్ష్మణ్, మాధురి శ్రీనివాస్ మహేష్, వాసు, స్వామి, శేఖర్, సోమేశ్ బాబు, మధు, సతీష్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎంపిడిఓ సోలేమాన్ రాజ్



**లోకేశ్వరం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి ఆవరణ, వరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ సోలేమాన్ రాజ్ కోరారు. మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వార్డుల్లో పర్యటించి పాత కుండలు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని సిబ్బందితో పారబోయించారు. ఇంటి పరిసరాల్లో మురుగు గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి గంధం వినయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ఫిర్యాదులకు హెల్ప్ డెస్క్

### మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మల్కాజిగిరి, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టరేట్ ఎంఎస్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల కోసం కలెక్టరేట్ లో ఎంపిడిఓ, మున్సిపాలిటి కార్యాలయాలలో కూడా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఏలాంటి సందేహాలు ఉన్నా ఈ హెల్ప్ డెస్క్ లలో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు అవసరమైన మేరకు డాక్యుమెంట్లు ఇవ్వని పక్షంలో ఇప్పుడు తీసుకుని ఎల్ఆర్ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆప్ (అప్)లో అప్లోడ్ చేయాలన్నారు. అవసరమైన మేరకు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

## బడంగ్ పేటలో ప్రభుత్వ స్థలాలు చెరువుల కబ్జా

- ఎఫ్టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై చర్యలు చేపట్టండి
- హైడ్రా కమీషనర్ కు శూరకర్ణారెడ్డి ఫిర్యాదు



**బాలాపూర్, ఆగస్టు 20(నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిఖం భూములలో వెలిసిన నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసి హైడ్రా కమీషనర్ కు బీజేపీ నాయకులు రామిడి శూరకర్ణ రెడ్డి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నగరంలోని అక్రమ కట్టడాలు, చెరువులలో కట్టిన బహుళ అంతస్తుల భవనాలను హైడ్రా ఆధ్వర్యంలో తొలగిస్తున్న నేపథ్యంలో ప్రజలు హర్షిస్తున్నారని, అదే క్రమంలో నగర శివారు కార్పొరేషన్ అయిన బడంగ్ పేట్ కార్పొరేషన్ అల్మాస్ గూడ లోని కోమటి కుంట, ఎర్రకుంట చెరువు శిఖం భూములను కాపాడాలని ఆయన కోరినట్లుగా ఓ ప్రకటన విడుదల చేశారు. అల్మాస్ గూడ లోని పోచమ్మ కుంట చెరువు, ఎర్ర కుంట చెరువు, కోమటి కుంట చెరువు ల పరిధిలోని సర్వే నెంబర్లు, శిఖం భూమిలోని కబ్జాకు గురైన భూములు వివరాలను సర్వే నంబర్లు, అధారాలతో హైడ్రా కమీషనర్ కు ఫిర్యాదు చేసినట్లుగా, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లుగా ఆ ప్రకటనలో తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**ముస్తాబాద్, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన వేముల మల్లేశం (40) అనే వ్యక్తి అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు ముస్తాబాద్ పోలీసులు తెలిపారు.మల్లేశం గత ఎనిమిది నెలల క్రితం బ్రతుకు దెరువు కోసం అప్పు చేసి, గల్ఫ్ దేశం వెళ్లి అక్కడ సరైన పని లేక తిరిగి ఇంటికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని, గల్ఫ్ కు వెళ్లేటప్పుడు చేసిన అప్పులు ఎలా తీర్చాలనే బాధతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి వేముల చెంచయ్య ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.మృతునికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

# ఉద్యోగస్తులు పనిచేసే చోటే నివాసం ఉండాలి

### అభివృద్ధి పనులను ప్రారంభించిన పొంగులేటి





**అశ్వారావుపేట, ఆగస్టు20 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట అశ్వారావుపేట నియోజకవర్గ,ఎమ్మెల్యే జారే ఆదినా రాయణ అనంతరం అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ములకలపల్లి మండలంలోని మంగపేట గ్రామంలో కోటి 56లక్షల రూపాయల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవ నాన్ని ప్రారంభించారు.అశ్వారావుపేట మండలం లోని నారాయణపురం, వినాయకపురం గ్రామాలలో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేము ఎలక్షన్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటివరకు ఐదు గ్యారంటీలు అమలు చేశామని. ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసామని రుణమాఫీ అవని రైతులు ఆం దోళన చెందాల్సిన అవసరం లేదని వారికి కూడా త్వరలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల ను గాని పేద ప్రజలను గాని ఏ అధికారైన ఇబ్బంది పెడితే సహించేది లేదని అన్నారు. ఏ శాఖలో పని చేసే అధికారి అయిన ఏ మండలంలో, ఏ జిల్లాలో పనిచేస్తున్నారో అక్కడే నివాసం ఉండి ప్రజలకు అం దుబాటులో ఉండాలని ఆదేశించారు. ఫారెస్ట్ అధికా రులు అత్యుత్సాహం ప్రదర్శించి రైతులను ఇబ్బంది పడితే మీరు మేము కూడా ఇబ్బంది పడాల్సి వస్తుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి

### ఆందోళన కారులకు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతు



**కాప్రా, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** ప్రజలు రోగాలకు కారణమైతున్న కాప్రా మండలం ఆదర్శ నగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు ఆందోళ చేపట్టారు. శ్వాసకోశ చర్మ సంబంధ వ్యాధులకు కారణం అవుతున్న డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి ఎత్తివేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మంగళవారం కాప్రా మండల తహసిల్దార్ సుచరితతో కలిసి మంగళ వారం ఆయన ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా రామ్కీ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రజలను రోగాల బారిన పడేలా రామ్ కి సమస్త ఇష్టానుసారంగా లారీలకొద్దీ చెత్తను డంపు చేయడం క్షమించరాని విషయం అని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడి డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రామ్కీ ప్రతినిధులను హెచ్చరించారు. చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు జమ్మిగడ్డ ఆదర్శనగర్ చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, బిఏ నవీన్ గౌడ్, బద్రుద్దిన్, రామకృష్ణ, నరేందర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఏ రహీం, కొండూరి మురళి పంతులు, షేర్ మణెమ్మ, శోభారాణి, కల్పన, సుజాత, యాదగిరి, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, నవీన్, గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి స్వాదీనం చేసుకున్న పోలీసులు



**దమ్మపేట, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో మందలపల్లి రాష్ట్రీయ రహదారి వద్ద ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుర్ జిల్లా నుండి భద్రాద్రి జిల్లా మీదుగా మహారాష్ట్ర తరలిస్తున్న ముఠాను అదుపులోనికి తీసుకున్నారు. పోలీసులు.మహారాష్ట్ర నెంబర్ ప్లేట్తో కలిగిన డిసిఎం వాహనంలో కెమికల్ లోడ్లో కింద భాగంలో గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను సోమవారం పట్టుకున్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ దమ్మపేట పోలీసులు.ఒడిస్సా నుండి మహారాష్ట్ర నాసిక్ జిల్లాతో పాటు ముంబయిలోని పరిసర ప్రాంతాలకు తరలిస్తున్న 275 ప్యాకెట్లలో 508 కేజీల ఉన్నట్టు గుర్తించారు. ఈ గంజాయి రవాణా కు సంభందించిన ముఠా సభ్యులంతా నాసిక్ జిల్లాకు సంబంధించిన 12 మంది వ్యక్తులు కాగా వీరంతా ముఠాగా ఏర్పడి ఒడిస్సా నుండి నాసిక్ వరకు ఈ గంజాయి రవాణా సాగుతుందని విచారణలో తేలగా, ఈ ముఠాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోనికి తీసుకోగా మరో ఆరుగురు వ్యక్తులు పరారీలో ఉన్నట్టు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మంగళవారం దమ్మపేట పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట సీఐ కరుణాకర్, టాస్క్ ఫోర్స్ సీఐ సత్యనారాయణ, టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రవీణ్, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది లు తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి



**విశాఖపట్నం, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** కోల్ కతాలోని మెడికొ హత్యను నిరసిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని కంచరపాలెం లో ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఐద్వాజోన్ అధ్యక్షులు కే. అనురాధ ఎం జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ ఘటన దేశాన్ని మరొకసారి ఉలిక్కిపడే విధంగా చేసిందన్నారు. మహిళల రక్షణకు ఏ

## వలిగొండ భువనగిరి మధ్య రాకపోకలు బంద్

### భారీ కేడ్లను ఏర్పాటు చేసిన పోలీసులు



**వలిగొండ, ఆగస్టు 20(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలి గొండ మండలం సంగెం వద్ద మూసి ఉదృతంగా ప్రవహిస్తుంది హైద రాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో వర్షాలకు వలి గొండ మండల పరిధిలోని సంగెం వద్ద ఉదృతంగా ప్రవహిస్తూ ఉండ దంతో వలిగొండ భువనగిరికి రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై డి.మహేందర్ రాకపోకలు నిలిపివేసి భారీకేడ్ల ను ఏర్పాటు చేశారు.

## తాగునీటి కోసం మున్సిపల్ కార్యాలయం ముట్టడి

### బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం



**తాండూరు, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** బీ తాండూరు పట్టణ కేంద్రంలో గత కొన్ని రోజులుగా త్రాగునీటి సరఫరా లో అంతరాయం కలగడంతో, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న బిజెపి తాండూరు పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అందరూ కలిసి ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయానికి ముట్టడి చేశారు. త్వరలో నీటి సరఫరా అయ్యేటట్లు చూడాలని మున్సిపల్ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. త్రాగునీటి సరఫరా లో మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయకూడదని వెల్లడించారు. ఈ సమస్యపై మున్సిపల్ చైర్మన్, శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో ప్రజలకు త్రాగునీరు అందకపోతే రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ బంద్ విజయవంతం

**ముస్తాబాద్, ఆగస్ట్ 29(నిఘా న్యూస్):** బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న మారణహోమం, అఘాయిత్యాలు,మానభంగాల నేపథ్యంలో భారత దేశమంతా బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావం తెలుపుతూ, అదేవిధంగా కోల్కత్తాలో మహిళా జూనియర్ డాక్టర్పై మానవ మృగాల జరిపిన మారణ హోమానికి వ్యతిరేఖంగా అఖిల పక్షం, హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ముస్తాబాద్ పట్టణం బంద్ విజయవంతం అయింది. అన్ని వర్గాల ప్రజలు, విద్య, వాణిజ్య, వ్యాపార సంస్థలు యజమానులు, హోటల్ యజమానులు, వైన్స్ యజమానులు సహకరించి, స్వచ్ఛందంగా షాప్లను బంద్ చేసి మద్దతు తెలిపారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా స్వచ్ఛందంగా బంద్ తెలిపిన ముస్తాబాద్ మండల ప్రజలకు ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితితో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.



## ఈరోజు కష్టపడితేనే...

# రేపటి భవిష్యత్తు బాగుంటుంది

- విద్యార్థులకు సూచించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి
- సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల, వసతి గృహం పరిశీలన



**అశ్వారావుపేట, ఆగస్టు 20 (నిఘా న్యూస్):** పిల్లలూ ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి. మంచిగా చదువుకుంటున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? మేము ఎవరో తెలుసు కదా చెప్పండి. మీ సమ స్యలు ఏమున్నా పరిష్కరిస్తాం.బాగా చదు వుకోండి మరి అంటూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విద్యార్థు లతో అన్నారు. మంగళవారం అశ్వారావు పేట మండలం సున్నం బట్టి గ్రామంలో గల ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలను తనిఖీ చేశారు.ప్రాంగణమంతా కలియ తిరిగి,వంటగది, విద్యార్థుల గదులు పరిశీ లించారు. అనంతరం పిల్లలతో కాసేపు మాట్లాడారు.మీకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి మీ కలెక్టర్ జితేష్ వీ.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్ మాదిరిగా మంచి ఉన్నత స్థానాల్లో ఉండాలని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి సూచించారు. అక్కడున్న ఓ బాలుడు తన పేరు మహేష్ అని చెప్పగా నువ్వు పెద్దయ్యాక హీరో మహేష్ బాబు లాగా అవుతావా మరి అని అడగడంతో అక్కడున్న వారంతా నవ్వారు.

**మేమెవరమో తెలుసు కదా..**

అరేయ్ పిల్లలూ నేను తెలుసు కదా అని పిల్లలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రశ్నించారు. దీంతో చాలామంది వో తెలుసంటూ తలలూపారు. ఆ తర్వాత మంత్రి పొంగులేటి ఎంపీ రఘురాంరెడ్డిని, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబును ఎమ్మెల్యే జారే ఆదినారాయణను, కలెక్టర్, ఎస్పీలను పిల్లలకు పరిచయం చేశారు.

**కాసేపు పిల్లలతో సరదా సంభాషణ..**

ఈ హాస్టల్లో 110మంది పిల్లలు ఉంటే ఆ చిన్న గిన్నెలో గుగ్గిళ్ళు ఉడక పెడుతున్నారు. అవి సరిపోతాయా మీకు అంటూ మంత్రి పొంగులేటి ప్రశ్నించ డంతో అక్కడున్న పిల్లలు పెద్దలు సరదాగా నవ్వుకున్నారు. చికెన్ ఎప్పుడు పెడుతున్నారు భోజనం బాగుంటుందా ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ మంత్రి, ఎంపీ ప్రశ్నించారు. మాకు బెడ్ షీట్లు, బంగాళదుంప కూర కావాలి తమకు బెడ్ షీట్లు, పరుపులు లేవని అందరికీ పూర్తిస్థాయిలో అందలేదని విద్యార్థులు మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ఎదుట వాపోయారు. దీనికి మంత్రి, ఎంపీ స్పందిస్తూ తప్పకుండా ఈ సమస్యలు పరిష్కరిస్తామని మీరు బాగా చదువుకోవాలి అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com